# కోరుకున్న మార్పు

పాలకోడేటి కృష్ణమూర్తి



శ్రీమతి నా అర్ధాంగి. సుమారు ఓ నెలరోజులనుంచి ఏమైందో ఏమో చిత్రంగా ప్రవర్తిస్తోంది. ఆధ్యాత్మిక ప్రసంగాలు ప్రవచనాలు బోర్డుని, బ్యానరుగాని, ప్రకటనగాని కనపడ్డం ఆలస్యం వాటిని వింటానికి వెళ్లిపోతుంది. ఆమె ముఖ కవళికలు చూస్తుంటే, తన్నుతాను మరచిపోయి ఏదో స్వర్గలోకంలో విహరిస్తున్నట్టుగా అనిపిస్తోంది. నాతోపాటు ఇంటిని పిల్లల్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయసాగింది. నేనంటే తిరస్కారభావం పొడసూపసాగింది. అంతేకాదు మానసికంగానూ, శారీరకంగానూ నాకు దూరం కాసాగింది. ఇంట్లో అన్ని పనులూ శ్రద్ధగా చేసే శ్రీమతి ఇప్పుడు ఏమీ చెయ్యటం లేదు సరికదా, చేసే ప్రయత్నం కూడా చేయదు.



## తెలదు.. ముడిపడదు!

అత్త కొట్టినందుకు కాదు తోటికోడలు నవ్వినందుకు అన్నట్టయింది ఇప్పుడు బిపాషా పరిస్థితి. అమ్మాయిలందరికీ జాన్ అబ్రహాం అంటే ఇష్టం.. మరి జాన్‌కు ఎవరిష్టమో కనుక్కోవడం కష్టమైంది. పర్మనెంట్ లవర్ బిపాషానే అంటాడు, ప్రియాంకా చోప్రాతోనూ, సమీరాలతోనూ ఇంకాసేపు వుంటాడు. జాన్‌తో ఎవరైనా తిరిగేది చూస్తుంటే, బిపాషాకేమో చిర్రెత్తుకొస్తోంది. విషయం తేలదు, అలాగని ముందుకు సాగదు. రీసెంటుగా విద్యాబాలన్ తెరమీదికొచ్చింది. జాన్‌తో రెస్టారెంట్లకు, సైట్‌సీయింగ్‌లకు వెళుతోందన్న వార్తలు బిపాషాకు కంపరం పుట్టిస్తున్నాయి. సిగ్గులేకపోతే సరి నేను తిరుగుతున్న వాడితో వీళ్లు తిరగడమేమిటి? కాస్తయినా కామన్‌సెన్స్ వుండకపోతే అంటూ విసుగుపడుతోంది. కేరళ కుర్రాడు, బెంగాలీ భామ ప్రేమ విషయంలో పాలునీళ్లు గానే వుంటున్నారు గానీ, పెళ్లి వరకూ వచ్చేసరికి రెండు ధృవాలై పోతున్నారు. దీన్ని బట్టి తేల్చుకోవాల్సింది బిపాషానే!

''ఆర్య నారీ! నాకో విషయం చెప్పు. ఆధ్యాత్మిక ప్రసంగాలు సాధుసంతుల ప్రవచనాల్లో ఏముందని వాటిపట్ల ఆకర్షితురాలివ య్యావు?'' అడిగాను ఓ రోజు.

దానికి బదులుగా శ్రీమతి నోరు సున్నాలా చుట్టి- ''భగ వంతునిపట్ల విశ్వాసం పెరు గుతుంది. అలౌకికమైన జ్ఞానం లభిస్తుంది. సుఖం, సమృద్ధి, మానసిక ప్రశాంతత వాటిలో ఇమిడి వున్నాయి. అంతేకాదు పుణ్యఫల ప్రాప్తి కూడా కలుగుతుంది'' అంది.

''నీ పుణ్యఫలప్రాప్తి సంగతి అటుంచు. అసలు నీకో విషయం తెలుసా?''

''ఏంటండీ''

''నాకు నలభై అయిదు సంవత్సరాలు నిండాయి. ఈ వయసు మనం సాంసారిక జీవితం గడపడానికి మంచి సమయం. ఈ వయసులోనే సాయం సంధ్య లాంటి ప్రశాంత వాతావరణం మనకి లభిస్తుంది. మనం మన కుటుంబ బాధ్యతలు చాలా వరకు పూర్తి చేసుకున్నాం. పిల్లలు కూడా పెద్ద వాళ్లయి వాళ్ల ప్రపంచంలో వాళ్లు న్నారు. ఇలాంటి సమయం లో ఇంటిని నన్ను పట్టించుకో కుండా సాధుసంతుల ప్రవచ నాలు వినాలంటూ తిరగడం నీకు భావ్యమా?'' అని అడి గాను.

''ఈ శరీరానిదేముం దండీ? ఇది క్షణభంగురమైన మాయలాంటిది. అసలైనది ఆత్మ. ఆత్మ అమరమైనది. దానికి మరణం లేదు. అది ఒక శరీరం నుంచి మరో శరీ రంలోకి ప్రవేశిస్తుంది- మీరు ధరించిన వస్త్రాన్ని వదిలి వేరే వస్త్రం ధరించినట్టుగా అన్న మాట. అలాగే ఆత్మశరీరాన్ని మార్చుకుంటుంది. దేశకాల పరిస్థితులతోపాటుగా వాతా వరణానికి అనుగుణంగా ఈ శరీరం రూపుదిద్దుకుంటుంది. ఆత్మ అనేది స్త్రీ లేక పురుషుడు కాదు. అది పరమాత్మ అంశ...

ఇది గీతార్థ సారం. భగవద్గీత చదవండి. మీకే తెలుస్తుంది'' అంది శ్రీమతి కళ్లని గుండ్రంగా తిప్పుతూ.

నాకు సర్రున కోపం వచ్చింది. తొండముదిరి ఊసరవెల్లి అయినట్టు శ్రీమతికి పిచ్చి ముదిరి పాకాన పడినట్టుంది అని మనసులో అనుకున్నాను ఎదురు మాట్లాడటానికి సాహసించలేక.

''అంటే నీ ధోరణి నీదేనన్నమాట. సాధు సంతుల మాటల మాయలో పడిపోయినట్లున్నావు. వాళ్ల ప్రవచనాలు విని ముగ్ధురాలవుతున్నట్టున్నావు. కానీ వాస్తవంలో అవేవీ నీకు అక్కరకు రావు. ఈ సాధువుల, సన్యాసులు మాటకారులు. వాళ్లమాటలు వశీకరణ మంత్రాలు. అదో మాయదారి కనికట్టు. నీ కర్థం కావటం లేదు'' అన్నాను.

''మీకు ప్రవచనాలపట్ల సాధు సంతుల పట్ల విశ్వాసం, నమ్మకం లేవు. ఈ సంగతి నాకు తెలుసు. కానీ మహానుభావులైన స్వాముల పట్ల అవమానకరంగా మాట్లాడటం మీకు భావ్యం కాదు'' అంది శ్రీమతి కించిత్తు కోపంగా.

కొద్దిపాటి విరామం తర్వాత– ''అసలు సాధుసంతుల గురించి మీకేం తెలుసని?'' ఎప్పుడైనా నేను కొని తీసుకువచ్చిన పుస్తకాలు, ఆడియో, వీడియో క్యాసెట్లు చూస్తేగా. ఒక్కొక్కరి ఉపన్యాసాలు వింటుంటే నన్ను నేను మరిచిపోతాను. సరళమైన భాషలో మనకి తెలియని తెలుసుకోలేని విషయాలు ఎన్నో చెబుతారు. వినడం మొదలెడితే మనలో ఓ రసాయనిక ప్రక్రియ మొదలై అక్కడనుంచి మనలో ఏదో మానసిక పరివర్తన కలిగిన అనుభూతి కలుగుతుంది. ఒక్కొక్కరిని చూస్తుంటే, వాళ్ల ఉపన్యాసమే కాదు, వాళ్ల సుందరమైన ముఖ వర్చస్సు, సౌందర్యం మనసులో నాటుకు పోతాయి'' అంది శ్రీమతి కళ్లు పెద్దవిగా చేస్తూ.

''మరి నీ అందం నా మనసులో నాటుకుపోయింది. మరి నన్నేం చేయమంటావు?'' ధైర్యం చాలకపోయినా అడిగేశాను.

''మీవన్నీ సాంసారిక శారీరక అవసరాలు. ఆత్మని గౌరవించడమే అసలే సేవ అనిపించు కుంటుంది. ఆ దాహం తీరాలంటే భర్తని సేవించడంలోనూ భర్త ఆకలి తీర్చడంలోనూ వుండదు. జ్ఞానం, అధ్యయనం అవసరం'' అంది శ్రీమతి.


శ్రీమతి మాటలు వింటుంటే ఆమె ఓ మూర్ఖురాలిగా నాకు తోచింది. ఆమె అజ్ఞానానికి నవ్వాలో ఏడ్వాలో నాకర్థం కాలేదు. నా బాధ శ్రీమతికి అర్థమైనట్టుంది. ''మనం ముళ్లబాటలో నడుస్తున్నప్పుడు బాధలు తప్పవు. ఉలి శిల్పిచేతుల్లో పడినప్పుడే సుందరమైన శిల్పం తయారవుతుంది. అలాగే సాధుసంతుల ప్రవచనాలు వింటే మనకి జ్ఞానం లభించి ఉత్తములుగా కీర్తింపబడతాం. ఇంట్లో సమృద్ధి జరుగుతుంది. శాంతి లభిస్తుంది. జ్ఞానోదయం ఒక్కసారి కలిగితే చాలు...'' అంది శ్రీమతి.

''మరి నువ్వు సాధుసంతులని ఆశ్రయించి ఆధ్యాత్మిక ప్రసంగాలు వింటూ ఉపవాస దీక్షలు పాటిస్తూ నియమనిష్ఠలతో వ్రతాలాచరిస్తూ ఇష్టం వచ్చినట్లు దానధర్మాలు చేస్తూ జ్ఞానం, సమృద్ధి, శాంతి అంటూ పరితపిస్తున్నావు. మరి సరియైన సమయంలో సరియైన తిండితిప్పలు లేక సంసార సుఖంలేక సంతసిస్తున్న నేను ఏం చేయాలి?'' అన్నాను వ్యంగ్యంగా.

దానికి శ్రీమతి –''వాళ్లు రాసిన గ్రంథాలు చదవండి. ఒక్కో పుస్తకం చదువుతుంటే అమృతధారలు కురుస్తున్నట్లుగా వుంటుంది. చాలా పుస్తకాలుంటాయి. మీకు కావాలంటే ప్రకాశకుల అడ్రస్ ఇస్తాను. తెప్పించుకోండి. ఎంత సరళమైన భాషలో వుంటాయంటే మీరు అర్థం చేసుకోవడానికి ఎవరి సహాయసహకారాలూ తీసుకోవాల్సిన అవసరం వుండదు'' అంది కళ్లెగరేస్తూ.

''ఓ ఇంటి ఇల్లాలుగా ఇంటిల్లిపాదినీ సంతోష పెట్టడం, గృహిణిగా నీ పనులు సక్రమంగా నిర్వర్తించడం భర్తపట్ల అనురాగం పిల్లలయందు ప్రేమను కలిగి వుండటం అవసరం. వాళ్లకి ఏ విధమైన కష్టం కలగకుండా చూడగలిగితే చాలు నీకు పుణ్యఫలప్రాప్తి లభించడానికి. కష్టపడకుండా ఇంట్లో సమృద్ధి జరగదు. శాంతిసౌఖ్యాలు లభించవు. ఇంతకన్నా మించిన ప్రవచనం మరొకటి వుండదు. తెలుసుకుని మసలుకో'' అన్నాను కొంచెం సీరియస్‌గా.

''అదేవిటండీ అలా అంటారు. మీరు గమనించారో లేదో, మీరు నన్ను 'శ్రీమాత' పేరుతో పిలిచినప్పుడు నా మనసులో ప్రణవ తరంగాలు పొంగుతాయి. నా మనసు పురివిప్పిన నెమలిలా నాట్యం చేస్తుంది. ఆ పేరులో ఓ ఝీంకారం వుంది. ఆనందం, ఉత్సాహం వున్నాయి. అదే మీరు నన్ను 'బాలాత్రిపుర వెంకట లక్ష్మీసుందరి' అంటూ పాత పేరుతో పిలిస్తే నాకేంటో ఒళ్లంతా భగభగ మండుతున్నట్లు.... ఒంటిమీద గొంగళిపురుగులు పాకుతున్నట్లు... మనసు శరీరం కుతకుత ఉడుకుతుంది. జీవితంలో ఉల్లాసం ఉత్సాహం వుండవు. బోరనిపిస్తుంది. ఏ రోజునయితే స్వామి హరిహరానంద నన్ను చూసి 'నువ్వు గత జన్మలో నా భార్య శ్రీమాతవి' అని అన్నారో అప్పటినుంచి ఆధ్యాత్మికపరంగా నేను శ్రీమాత అని పేరు పెట్టుకున్నాను. ఆనాటినుంచి ఇరవైనాలుగ్గంటలూ ప్రసన్నంగా వుండగల్గుతున్నాను. ఇకనుంచి మిమ్మల్ని ప్రేమగా 'ఓం' అనే పేరుతో పిలుస్తాను. ఎందుకంటే మిమ్మల్ని 'వీరవెంకట సత్యసాయి నాగ సుందరరావు' అనే పేరుతో పిలవాలంటే ఎంతో ఆయాసపడాల్సి వస్తోంది''




''అవును. నిజమే. పేరులోనే వుంది పెన్నిధి అని ఎక్కడో చదివినట్టు గుర్తు'' అన్నాను. నేను సుఖంగా వుండాలంటే శ్రీమతి చెప్పిందానికి నేను ఒప్పుకోవాలి. ఆమె కోమల భావాలు గౌరవించడంలోనే నా మేలు ఇమిడి వుందని నాకు తెలుసు.

రోజులు గడుస్తున్నాయి. కాలం ఎవరికోసమూ ఆగదు కదా. రోజురోజుకీ శ్రీమతి చేసే పనులకి నాలోని సహనం నశించసాగింది. అంతేకాదు,

ఆవిడ కొనే పుస్తకాలకి, క్యాసెట్లకి, సీడీలకి నా బడ్జెట్టు గిరికీలు కొట్టసాగింది. కానీ నాకు తెలిసినంతవరకు శ్రీమతి అనుకున్నట్టుగా జ్ఞానం, సమృద్ధి శాంతిసౌభాగ్యాలూ మా ఇంటి తలుపు తట్టలేదు.

ఒకరోజు శ్రీమతితో –

''డార్లింగ్, ఆధ్యాత్మిక సమీరా, శ్రీమాతా ఇంకా ఎంత కాలమని నన్ను పస్తులుంచుతావు;'' అడిగాను చిరాగ్గా.

వెంటనే శ్రీమతి నాకేసి గుర్రుగా చూస్తూ ''మార్పు రావాలంటే సమయం పడుతుందిగా. గత కొన్ని సంవత్సరాలనుంచి ఎక్కడైతే దుష్టగ్రహాలు కాపురం పెట్టాయో అక్కడ వెంటనే సమృద్ధి జరగదు. శాంతి సౌభాగ్యాలు గోచరించవు. అందుకనే నేను స్తోత్రపాఠాలు, భక్తిగీతాలు, పారాయణలు అన్నీ చేస్తున్నాను. ఇవన్నీ మీకు అర్థం కావాలంటే మీలో కూడా మార్పు రావాలి'' అంది శ్రీమతి నోరు పెద్దదిగా చేస్తూ.

ఒకరోజు వుదయం లేవగానే శ్రీమతి కళ్లు బాగా ఎర్రబడి వాచి వున్నాయి.


''ఏమైంది; అలా వున్నావు? నిద్రపట్టలేదా?'' అని అడిగాను.

శ్రీమతి కళ్లనీళ్ల పర్యంతమవుతూ–

''నిన్న సాయంత్రం స్వామి హరిహరానంద స్వామి ప్రవచనాలు వింటానికి మన కాలనీలోని కమ్యూనిటీ హాలుకి వెళ్లాను. ఆయన ఓ రెండు గంటలపాటు ఆధ్యాత్మికోపన్యాసం గావించారు. ఆ రెండు గంటల సమయం రెండు నిమిషాల్లా అనిపించింది. ఆయన స్వరంలో గారడీ మిళితమై వుంది. ఆయన నేత్రాలలో అలౌకిక మైన కాంతి నిండి వుంది. స్పష్టమైన ఉచ్చారణ, అర్థవంతమైన పలుకులు. ఉపన్యాసం పూర్తవగానే ఏమైనా సమస్యలుంటే సంక్షిప్తంగా ప్రశ్నలడగమన్నారు. నేను వెంటనే నిలబడి 'స్వామీ ఒక శంక' అన్నాను. దానికి స్వామి వినోదం మిళితమైన స్వరంతో 'లఘునా, గురునా?' అన్నారు. దాంతో అక్కడున్న వాళ్లంతా భళ్లున నవ్వుతూ నావంక చూశారు. నేను సిగ్గుతో చచ్చిపోయాననుకోండి, అందరూ నన్నే చూస్తుండడంతో నా నవనాడులూ కుంగిపోయినట్లనిపించింది. వెంటనే అక్కడ్నించి లేచి వచ్చేశాను'' అంది.

నా మనసు తేలికయ్యినట్లనిపించింది. హమ్మయ్య. ఇక శ్రీమతి ఎక్కడికీ పోదు. ఆధ్యాత్మిక ప్రవచనాలకి ఉద్వాసన పలికినట్లే అని మనసులో సంతోషిస్తూ– ''ఇకనైనా తెలివిగా మసలుకో. సాధుసంతుల ప్రవచనాలు వినడానికి పరుగులు పెట్టడం, ఎల్లప్పుడూ పూజాపురస్కారాలలో నిమగ్నం కావటం దాంపత్యజీవితంనుంచి నిన్ను దూరం చేస్తాయి. ఇంటిపట్టున వుండి భర్త తిండి తిన్నాడో లేదో భర్త అవసరాలేంటో గమనించి మసలుకో'' ఉపోద్ఘాతంగా అన్నాను.

అయినా సరే, ''పెరుగు పెరుగే, మజ్జిగ మజ్జిగే.' వాణిజ్య ప్రకటనలో అన్నట్లుగా అంటూ మళ్లీ ఎక్కడికో తుర్రుమంది శ్రీమతి.



''ఇన్నాళ్టికి నాకు బుద్ధొచ్చింది. ఇకనుంచి నన్ను 'బాలా త్రిపుర వెంకట లక్ష్మీసుందరి' అనే పిలవండి. శ్రీమతి పేరుతో పిలవకండి. నన్ను ఏదో దుర్గంధం ఆవరించినట్లవుతుంది. నేను కూడా ఇకనుంచి మిమ్మల్ని 'ఓం' అనే పేరుతో పిలవను. 'వీర వెంకట సత్యసాయినాగ సుందరరావు' అనే పిలుస్తాను. ఆ పిలుపులోనే నాకు ఆత్మీయత గోచరిస్తుంది''

మరునాడు సాయంత్రం నేను ఆఫీసు నుంచి ఇంటికి వచ్చేసరికి శ్రీమతి కనపడలేదు. మళ్లీ స్వామి హరిహరానంద ప్రవచనాలు వింటానికి వెళ్లినట్లుంది. ఇక ఈవిడ ఇంతే. మారేలా లేదు. శ్రీమతికి చెప్పిచెప్పి నా తలప్రాణం తోకకొస్తోంది. బాధతో నా మనసు విలవిలలాడింది.

రాత్రి, సమయం తొమ్మిది గంటలు దాటింది. టీవీలో వార్తలు వింటూ భోజనం చేస్తున్నాను. ఇంతలో కాలింగ్‌బెల్ మోగటంతో వెళ్లి తలుపు తీశాను. ఎదురుగా శ్రీమతి. నా వెనకగా లోనికొచ్చింది. నాకు అన్నం వడ్డిస్తున్న మరో స్త్రీని చూసి అవాక్కయింది. రెండు నిమిషాల తర్వాత తేరుకుని –

''ఎవరీమె? మీకు అన్నం వడ్డిస్తోందేంటి?'' అంటూ ప్రశ్నార్థకంగా ముఖం పెట్టింది.

''ఇంకా ఎవరంటారేంటి? ఈవిడ నా భార్య. ఈరోజే రిజిస్టర్ మ్యారేజీ చేసుకున్నాం'' చెప్పాను ప్రసన్నవదనంతో.

శ్రీమతికి కోపం నషాలానికి అంటినట్టుంది. వెంటనే గుడ్లురుముతూ–

''నేను బతికుండగా మిమ్మల్ని మరో పెళ్లి చేసుకోమని సలహా ఇచ్చిన సన్నాసెవరు?' అరిచింది కోపంగా.

''దానిదేముంది? మొగుడూ పిల్లలంటే నీవు లెక్కచేయవు. ఎప్పుడు చూసినా సాధుసంతుల ప్రవచనాలంటూ వెళ్లిపోతుంటావు. నోములూ వ్రతాలూ అంటూ పూజాపునస్కారాలలో నిమగ్నమయిపోతావు. నీ ఇష్టం వచ్చినట్టు నువ్వుంటున్నప్పుడు నా ఇష్టం వచ్చినట్లు నేనుంటాను'' అన్నాను పెడసరంగా.

శ్రీమతి కళ్లలో నీళ్లు తిరుగుతుండగా ''ఏంటీ మీరు నిజంగా మళ్లీ పెళ్లి చేసుకున్నారా?'' అంది.

''ఔను. నాకంటూ ఒక ఆలంబన ఉండాలిగా'' అన్నాను.

''నన్ను క్షమించండి. నేను తప్పు చేశాను. మీరు లేని జీవితం వ్యర్థం'' పశ్చాత్తాప స్వరంతో అంది శ్రీమతి.

''చెప్పండి. ఇదంతా అబద్ధం అని చెప్పండి. ప్లీజ్'' కొంగుతో కళ్ళు తుడుచుకుంటూ బ్రతిమాలసాగింది శ్రీమతి.

శ్రీమతిని ఇంకా ఏడ్పించడానికి మనస్కరించలేదు.

''అవును. అంతా అబద్ధమే. ఆవిడ పేరు శ్రీలత. మా ఆఫీసులో టైపిస్ట్. నీ కళ్ళు తెరిపించడానికి ఈ నాటకం ఆడాల్సి వచ్చింది'' అన్నాను నవ్వుతూ.

''ఇన్నాళ్టికి నాకు బుద్ధొచ్చింది. ఇకనుంచి నన్ను 'బాలా త్రిపుర వెంకట లక్ష్మీసుందరి' అనే పిలవండి. శ్రీమతి పేరుతో పిలవకండి. నన్ను ఏదో దుర్గంధం ఆవరించినట్లవుతుంది. నేను కూడా ఇకనుంచి మిమ్మల్ని 'ఓం' అనే పేరుతో పిలవను. 'వీర వెంకట సత్యసాయినాగ సుందరరావు' అనే పిలుస్తాను. ఆ పిలుపులోనే నాకు ఆత్మీయత గోచరిస్తుంది'' అంటూ నన్ను కౌగిలించుకుంది శ్రీమతి మా ఆఫీసులో పనిచేసే టైపిస్ట్ ఎదురుగా వుందన్న ధ్యాస కూడా లేకుండా.

''గతం గతః. గతించిన రోజులు మర్చిపోదాం. సుఖంగా కాలం గడుపుదాం'' అన్నాను సంతోషంగా.

''అవునండీ. నాకిప్పుడు జ్ఞానోదయమైంది. అతి సర్వత్రా వర్జయేత్. అవసరానికి మించి ఏం చేసినా బెడిసికొడుతుందని దీనర్థం'' అంటూ నవ్వసాగింది శ్రీమతి. నేనూ నవ్వాను ఆనందంతో. మా నవ్వులో టైపిస్ట్ కూడా శృతి కలిపింది, మేమిద్దరం ఒకటయ్యామన్న సంతోషంతో.

★